**★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు**

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 3 సంచిక : 3 ఎడిటర్ : వై. కనకరాజు 2008 సెప్టెంబర్ 16-30 పేజీలు : 8 వెల : రూ. 5/-

**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**




*(గతసంచిక తరువాయి....)*

సాటి సోదరుని ప్రేమింపనివాడు దేవుని ఎలా ప్రేమింపగలడని వాక్యం ప్రశ్నిస్తుంది? జవాబు చెప్పగలిగే స్థితిలో సహోదరులుండాలి, జాగ్రత్త సుమా!

**★ తాను చూచిన తన సహోదరుని ప్రేమింపనివాడు తాను చూడని దేవుని ప్రేమింపలేడు.**

పై లేఖనం తన సహోదరుని ప్రేమించని వాడు దేవునిని ప్రేమించలేడని ఖండితంగా చెబుతుంది. కాబట్టి మనం మన సహోదరులను ప్రేమింపబద్ధుల మైయున్నాము.

ఆలాగుననే మన ప్రేమ కేవలం మాటలతో కాక క్రియలతో కూడినదై ఉండాలంటోంది మరో లేఖనం.

**★ నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? (రక్షింపలేదనే కదా అర్థం!) ఒక సహోదరుడైనను, సహోదరియైనను దిగంబరులై ఆనాటికి భోజనములేక యున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక- సమాధానముగా వెళ్లుడి, చలికాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? (ప్రయోజనంలేదని గ్రహించాలి) అలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును.**

ప్రియులారా! పై దేవుని వాక్యంలో అనేక వివరణలు, ప్రశ్నలు చూసారు. ఆ వివరణలకు, ప్రశ్నలకు జవాబు ప్రభువైన యేసుక్రీస్తు తన చేతల్లో చూపారు. అదే మనకు మాదిరి. ఆయనను గూర్చి బైబిలు అంత ఉన్నత సాక్ష్యమిస్తుంది. ఆయన సమస్త మానవాళిపై చూపిన ప్రేమకు వెలకట్ట లేమనిపిస్తుందెవ్వరికైనా. ఆయనను గూర్చియు ఆయన చేసిన కార్యమును గూర్చియు శిష్యుడైన యోహాను సాక్ష్యమిస్తూ ఆత్మ ప్రేరేపణతో వ్రాసిన వాక్యం ఎంత గొప్పగా అనిపిస్తుందో చదవండి.....

**★ ఆయన "మన" నిమిత్తము "తన ప్రాణము" పెట్టెను గనుక దీనివలన ప్రేమయెట్టిదని తెలిసికొనుచున్నాము.**

ప్రేమంటేనే సహోదరుల కోసం మన ప్రాణాలు పెట్టుటంటోంది బైబిలు. ప్రేమంటే తెలియజేసిన దేవుని లేఖనాన్ని తన జీవితంలో నెరవేర్చి చూపిన యేసుప్రేమను వర్ణింపశక్యమా? మనకోసం, మన పాపాల కోసం తన ప్రాణాలను పెట్టి మనకు "మార్గం" చూపిన యేసు ప్రేమామయుడే సుమా! అట్టి ప్రేమామయుని కల్గియున్న మనం ఆ ప్రేమను అనేకులకు కనబర్చాలి. తద్వారా దేవుని ప్రేమ వెల్లడై మరనేకులు ఆ మార్గాన్ని అనుసరించు టకు కారకులం మనమే కాగలం! అదే మనకు భాగ్యం. దేవునికి స్తోత్రం. అట్టి ధన్యత దేవుడు మనందరకు దయచేయాలని ఆశిస్తున్నాం. అట్టి పనిలో మనందరం సఫలులగునట్లు ప్రార్థిద్దాం. దైవాశీర్వాదాలు పొందుదాం!

-ఆమెన్ (ఆలాగు కలుగుగాక).

**తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక**




ప్రభువునందు ప్రియులకు!

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవుసరం. అమూల్యమైన ఓ గొప్ప మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకును ప్రార్ధించుడి. మీ ప్రేమను బట్టి ....**

**దేవునికి స్తోత్రము**

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**


## మరో "బిగ్" బ్యాంగ్



**యూ**రోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్‌రీసేర్చ్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఇతర దేశాల శాస్త్రవేత్తలతో కలిసి బిగ్‌బ్యాంగ్ ప్రయోగాన్ని నిర్వహించారు. ఫ్రెంచ్-స్విస్‌దేశాల సరిహద్దుల్లో, జూరాపర్వత ప్రాంతంలోని భూగర్భంలో ఈ ప్రయోగం నిర్వహించారు. విశ్వ ఆవిర్భావం ఎలా జరిగిందనే అంశానికి సంబంధించి శాస్త్రవేత్తలు పలు సింద్ధాంతాలను ప్రతిపాదించారు. వీటిలో అనేకమంది బిగ్‌బ్యాంగ్ సిద్దాంతాన్ని బలపరుస్తున్నారు. దీన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త అబ్బిలేమాయిట్రె ఈ సిద్దాంతం ప్రకారం10000నుంచి 20000 మిలియన్ సంవత్సరాల కిందట న్యూట్రాన్, ప్రోటాన్, ఎలక్ట్రాన్ వంటి వాటితో కాస్మిక్ పదార్థం ఒక ముద్దగా ఉండేది. దీనిలో ఒక పేలుడు సంభవించి, సౌరమండలంతో సహా ఇప్పుడున్న విశ్వం ఏర్పడింది. ప్రస్తుత ప్రయోగంలో శాస్త్రవేత్తలు విశ్వంలో మొదట ఏర్పడిన పరిస్థితులను సృష్టించనున్నారు. దీనికోసం సెర్న సంస్థ భూగర్భంలో 27 కిలోమీటర్ల పొడవున్న లార్జ్ హాడ్రన్ కొలైడర్‌ను తయారుచేసింది. దీనిలో ప్రోటాన్లను కాంతివేగంతో ఢీ కొట్టిస్తారు. దాంతో బిగ్‌బ్యాంగ్ జరిగినప్పటి పరిస్థితులు ఏర్పడతాయి. ఆ విధంగా శాస్త్రవేత్తలు విశ్వరహస్యాలతో పాటు ప్రస్తుతం వారికి అంతు చిక్కని కృష్ణ పదార్థానికి సంబంధించిన వివరాలు తెలుస్తాయి.

చూడాలి మరి శాస్త్రవేత్తలు ఎంతమాత్రం సఫలీకృతులైతారో?!

## అణు ఒప్పందానికి ఎన్ఎస్‌జి ఆమోదం



అణు ఒప్పందానికి ఎన్ఎస్‌జి ఆమోదం భారత, అమెరికా అణు ఒప్పందానికి, భారత్‌తో అణువాణిజ్యం చేయడానికి అవసరమైన మినహాయింపునకు 45 అణుసరఫరా దేశాల గ్రూప్ (న్యూక్లియర్ సప్లై గ్రూప్) ఎన్ఎస్‌జీ ఆమోదం లభించింది. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో జరిగిన ఎన్ఎస్‌జీ సమావేశంలో ఈ ఆమోదం లభించింది. అణ్వాస్త్ర నిరోధక ఒప్పందం (ఎన్‌పిటి), సమగ్ర అణు పరీక్షల నివేదిక ఒప్పందం (సిటిబిటీ)లపై సంతకం చేయనప్పటికి భారతదేశంతో అణు వాణిజ్యం చేసేందుకు ఆ దేశాలు అంగీకరించాయి. ఈ మేరకు నిబంధనలను సడలించారు.

**ప్రత్యేక సూట్లు × బాంబులు**
3లో..

## కొలంబియాతో భారత్ ఒప్పందం

ప్రధానంగా చమురు ఉత్పత్తి చేసే కొలంబియాతో దేశంతో భారత దేశం చరిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం హైడ్రోకార్బన్ - చమురు, సహజ వాయువుల అన్వేషన,ఉత్పత్తి రంగాల్లో ఇరు దేశాలు శిక్షణ, మానవ వనరులను అభివృద్ధి చేసుకోవడం తదితర అంశాల్లో పరస్పరం సహకరించుకుంటాయి. భారతదేశానికి చెందిన ఓఎన్‌జీసి విదేశీ లిమిటెడ్ (ఓవీఎల్), చైనాకు చెందిన సైనోపెక్‌లు కొలంబియాలో ఇప్పటికే సంయుక్తంగా ఒక ఉత్పత్తి కేంద్రాన్ని నిర్వహిస్తున్నాయి. దీన్నుంచి రోజూ 25 వేల బ్యారెల్ల చమురు ఉత్పత్తి అవుతుంది.

**క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాను కట్టి సహకరించండి**

**క్రైస్తవనాడు ఆహ్వానం**

పాఠకులకు మరియు కాపర్లకు ఓ విన్నపం!
మీరు విశాఖ వారైనా, దూరప్రాంతాలవారైనా
మీకిదే మా ఆహ్వానం!!
మీ రాక, మీ ప్రార్థనలు మాకు ఆశీర్వాదం

ప్రతి నెల 20 తేదిన సా॥ కార్యాలయం వద్ద ప్రార్థన జరుగుతుంది. అవకాశం ఉన్నవారు పాల్గొనాలని తెలియజేస్తున్నాం

H.O. : D.No. 4 -122, SUNDAR NAGAR,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040
Cell : 9490266640, 9346960601, 9292006116.

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 3 16-30 సెప్టెంబర్, 2008

★ ★ ★

# రాజకీయం-క్రైస్తవ్యం

ఈ మధ్యకాలంలో క్రైస్తవ మిషనరీలు రాజకీయాలవైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ చూసినా రాజకీయ చర్చలేనట. ఏ మీటింగులో చూసినా రాజకీయనాయకులు తమకు అంతపరిచయం, ఇంతపరిచయం అని ఊదరగొట్టు కొంటున్నవారే కన్పడుతున్నారు. ఇది గొప్ప చోద్యంగా మాబోటివారికి కన్పిస్తుందనుటలో సందేహాలకు తావేలేదు. ఒకప్పుడు దేవుడు మమ్మల్ని దరిద్రతలోనుండి ధనం వైపునడిపించాడన్న సాక్ష్యాలు ఊదరగొట్టి పబ్బం గడుపుకున్న బోధకులు ఇప్పుడేమో రాజకీయ నాయకుల పంచనజేరి ప్లేటు పిరాయించారనిపిస్తుంది. దేవునికి మొండిచెయ్యి చూపి రాజకీయుల హస్తాలవైపు పరుగెడుతున్నట్లు ఆయా సభలకు, ఫెలోషిప్పులకు హాజరైన చిరుకాపర్లు చర్చించుకొంటున్నారు. ఈ చర్చలెవరికీ పట్టవు. రాజకీయ నాయకుల పంచనజేరిన వారు పెద్ద సేవకులుకదా! అందువల్ల వారు చిన్నవారి గోడు వినరే వినరట. చిన్నవారి గోడే కాదు బోధలు కూడా వీళ్ళకి ఏహ్యంగా కనబడ్తుంటాయి?! లేఖనాలు అసలే వారికి జ్ఞప్తికి రావు. ఒక వేళ వచ్చినా తమ సొంత పలుకుబడి పెంచుకొనేందుకే విలువిస్తారే గాని దేవుని వాక్యానికి లోబడరని వినికిడి. అట్లాంటి అలవాటే వారు కోల్పొయారని చిరుకాపర్ల వేదన. కొందరు పెద్దలం అనుకునే క్రైస్తవనాయకులైతే రాజకీయ పార్టీలవైపు వెళ్ళిపోతున్నారు. ఎవరికి నచ్చిన పార్టీల వెంట వారు తిరుగుతూ దేవుడు తమకు ఇచ్చిన అమూల్యమైన సువార్తా సమయాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని ఎందరో విశ్వాసులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. క్రైస్తవనాయకుల్లో కొందరైతే ఏకంగా ఎలక్షన్లలో నిలబడతామని తద్వారా క్రైస్తవులకు రావాల్సినవి సాధించి అందరినీ ఉద్ధరిస్తామని మభ్యపెడుతున్నట్లు తెలుస్తోంది. ఇన్నిరకాల తర్జనబర్జనలకు తావిచ్చువారు నిజంగా క్రీస్తువారేనా అని లేఖన పండితులు ప్రశ్నిస్తున్నారు. క్రీస్తు స్థాపించే రాజ్యం పరలోకమని బైబిల్లో చూస్తాము. ఆయనను స్మరిస్తున్నామనే ప్రగల్భాలు పలికే వీరు స్థాపించేది ఏ రాజ్యం అని ప్రశ్నిస్తూ హేళన చేయువారు బయల్దేరినా ఆశ్చర్యపోనక్కర్లే. క్రైస్తవనాయకులు ఇప్పటికైనా ఆలోచించాలి! వారు కట్టేది క్రీస్తు చెప్పినట్లు పరలోకరాజ్యమా? లేక వారి వారి సొంత సామ్రాజ్యాలా? ఎవరికి వారే ప్రశ్నించుకోవాలి. క్రీస్తుతత్వమే మీలో లేకపోతే క్రైస్తవ్యం యొక్క విలువ మీకేం తెలుస్తుందన్నదే మిలియన్‌డాలర్ ప్రశ్నన్నది అనేక విశ్వాసుల మాట.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

**ప్రార్థనలతో, చందాలతో క్రైస్తవనాడును బలపర్చండి**

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట...

## బైబిల్ × సైన్స్ 34

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

**★ వర్షమునకు తండ్రియున్నాడా? మంచుబిందువులను పుట్టించువాడెవడు? మంచుగడ్డ యెవని గర్భములోనుండి వచ్చును? ఆకాశమునుండి దిగు మంచును ఎవడు పుట్టించును? జలములు రాతివలె గడ్డకట్టును; అగాధజలముల ముఖము గట్టిపరచబడును.**

*(శాస్త్రీయ వివరణలో ....)*
మీ దగ్గరున్న గ్లోబులో అంటార్కిటికాను చూడాలంటే గ్లోబును పైకెత్తి కిందకి చూడాలి. గ్లోబుమీద తెల్లని రంగుతో సూచించే ఈ ఖండంమీదకి వెళితే ఎటు చూసినా గడ్డకట్టిన మంచే కనిపిస్తుంది. మీ కాళ్ళ కింద కూడా కొన్ని కిలోమీటర్ల లోతు వరకు మంచే.

***పొర తీస్తే....***
దక్షిణ ధ్రువంగా పిలిచే ఈ మంచు ఎడారే ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. బత్తాయి పండు తొక్క ఒలిచినట్టుగా మీరు ఈ మంచు పొరను తొలగించ గలిగితే దాని కింద ఏం కనిపిస్తాయో తెలుసా! అమెజాన్ కన్నా పొడవైన నదులు! వందలాది చెరువులు! మంచు పొరల కింద ఉన్నా ఈ నదులు, సరస్సులలో నీరు గడ్డకట్టకుండా ఉండడం మరో వింత! ఆ నీటిలో ఇంతవరకు మనకు తెలియని సూక్ష్మజీవులు కూడా ఉన్నాయి! మొత్తానికి ఇదంతా మరో సరికొత్త భూభాగంలాగా ఉంటుంది! ఈ భూభాగం అమెరికా సంయుక్త రాష్ట్రాల వైశాల్యం కంటే ఒకటిన్నర రెట్లు పెద్దది కూడా!



***ఎలా తెలుసు?***
'పేరుకుపోయిన మంచు కింద ఏముందో చూసినట్టుగా చెబుతున్నారే?' అనే సందేహం కలిగిందా? మనిషి స్వయంగా చూడలేకపోవచ్చు కానీ సైన్స్ చూడగలదు. మనిషి చేసిన పరికరాలు చూడగలవు. ఇవన్నీ ఉపగ్రహాలు, అధునిక రాడార్లు, రేడియో ఎకో సౌండింగ్ విధానాల సాయంతో శాస్త్రవేత్తలు కనుగొన్న నిజాలే. నిజానికి పదేళ్ళ క్రితం కూడా అంటార్కిటికా కింద ఇలాంటి భూభాగం ఉంటుందని తెలీదు. అప్పుడు కొన్ని సంకేతాల ఆధారంగా ఊహించిన అంశాలు ఇప్పుడు తాజా పరిశోధనల వల్ల నిజమయ్యాయి.

***ఏమి ఉంటాయి?***
ఇంతవరకు చేసిన పరిశోధనల ప్రకారం కనీసం 145 సరస్సులు అంటార్కిటికా కింద ఉన్నాయి. ఇవ్వనీ కూడా నదీ ప్రవాహాలతో అనుసంధానించి ఉన్నాయి. ఈ ఏడాది మరిన్ని పరిశోధనలు చేయడానికి శాస్త్రవేత్తలు అంటార్కిటికా బయల్దేరుతున్నారు. వారి ఊహప్రకారం దాదాపు సరస్సుల సంఖ్య 500 వరకూ ఉండవచ్చు. ఇవన్నీ 4 కిలోమీటర్ల మందాన పేరుకుపోయిన మంచు కింద ఉన్నాయి.

(వచ్చే సంచికలో...)




# ప్రత్యేక సూట్లు × బాంబులు

హైదరాబాద్ ఢిల్లీ వరుస విధ్వంసాలు తమ పనేనని ఇండియన్ ముజాహిదీన్ మళ్లీ ప్రకటించుకుంది. అంతకు ముందు జైపూర్ పేలుళ్లతో మొదలైన ముజాహిదీన్ ఈమెయిల్ బెదిరింపులు అహ్మదాబాద్,బెంగళూర్‌ల వరుస విస్ఫోటనాలలో కూడా తమ హస్తముందని చెప్పుకునేవరకు సాగాయి. నేడు గణేశ్ ఉత్సవాల సందర్భంగా భద్రత దృష్ట్యా సెక్యురిటీ విభాగం విదేశాలనుంచి ప్రత్యేకమైన రెండు ప్రత్యేక బాంబు నిర్వీర్య(ఇన్‌డిస్పోజబుల్ సూట్-మోడల్ ఎం35) సూట్లను తెప్పించింది. వీటితోపాటు పోర్టబుల్ స్కానర్‌ను కూడా తెప్పించారు. కెవలర్ ఫ్యాబ్రిక్ లనే ఒకప్రత్యేక గుడ్డతో తయారు చేసిన ఈ సూటు విలువ రూ.10లక్షలు ఉంటుంది. బరువు 20కిలోలు. ఎంత శక్తివంతమైన బాంబులు పేలినా కూడా దాని స్ప్లింటర్స్ సూట్లోకి వెళ్లే ప్రసక్తే ఉండదు. ఇక పోర్టబుల్ ఎక్స్‌రే స్కానర్ విషయానికి వస్తే దీని విలువ సుమారు 14 లక్షలు ప్రత్యేక ల్యాప్‌ట్యాప్, దానికి అనుసంధానంగా పనిచేసే కెమెరా ఉంటుంది. పేలుడు పదార్థం కనిపించకుండా ఏ డబ్బాలో ఉన్నాసరే ఆ కెమెరాను డబ్బా ముందు పెట్టి 50 అడుగుల దూరంలోకి వెళ్లాలి. ల్యాప్‌ట్యాప్ ఆపరేట్ చేస్తే కెమెరాలో ఉన్న లెన్స్‌లన్నీ డబ్బాలో ఉన్నది పేలుడు పదార్థమా కాదా, ఉంటే అది ఏరకమైనదో కూడా గుర్తుపట్టేయొచ్చుట!

బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి....)

దేవుడు కూడా కాలం గడిచేకొద్ది మర్చిపోతాడు. అప్పుడు అవన్నీ వాటంతటవే సర్దుకొంటాయి అని చెప్తాడు. దేవుని వాక్యమేమో మన బలహీనతలలో మన ప్రధాన యాజకుడైన క్రీస్తు సహ అనుభవం కలిగిన వాడనీ, అన్ని విషయాలలోను మన వలె శోధించబడ్డాడని (హెబ్రీ 4:15,16) చెబుతూ ఉండగా-"ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగిలిగి యున్నాము". (ఎఫెసీ 2:18) అని చెబుతూ ఉండగా ఎవరిపై విశ్వసించి తండ్రిని సమీపిస్తున్నామో ఆ పునాదిని బలహీన వర్చాలని వాడు చూస్తాడు. ఒకవేళ సాతానుడు నిన్ను నీ పాపాలను బట్టి నిందిస్తూ ఉంటే దానిని ఒప్పుకొని విడిచిపెట్టి, వాడు మళ్లీ నీదగ్గిరికి వచ్చినపుడు ఈ వాక్యాన్ని చెప్పి-"మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును."-(1 యోహాను 1:9) సిగ్గు సిగ్గు సాతానా నన్ను విడిచి పారిపో అని చెప్పండి.

దేవునిపై, మనకున్న విశ్వాసంపై సైతాను దాడి చేసి అనుమానం కలుగజేస్తాడు. మీరు ఆలోచించండి దేవుని యందలి విశ్వాసాన్ని అనుమానించడం వలన ఎంత ప్రార్థించినా, ప్రార్థించినా జవాబు మాత్రం పొందము. ఈ విధంగా అపనమ్మికతో చేసే ప్రతి ఒక్కరి ప్రార్థనను దేవుడు త్రోసి పుచ్చుతాడు. ఆయనకు ప్రియమైన వాళ్ళు ఉన్నారు. నీవు మాత్రము వారిలో ఒకడవు కాదు, ప్రార్థన గురించి నీవు మర్చిపో, దానివల్ల నీకు ఒరిగేదేమి లేదు అని నిన్నుసైతాను భ్రమ పెడతాడు. అలాంటి సమయంలో నీవు ఏమి చెయ్యాలి అంటే గతంలో నీవు దేవునికి ప్రార్థించినప్పుడు వచ్చిన జవాబుల లిస్టును తీసి దేవుడు ఎంత గొప్పవాడు అనే సత్యాన్ని సైతానుకు చెప్పు. దేవుడు నన్ను కొన్ని అంశాలు ప్రార్థించమన్నాడని సైతానుకు గుర్తుచెయ్యి. సైతాను నోడించడానికి ఇదొక మార్గము. అంతేకాక మీరు దేవునికి అతి ప్రియులని, కనుక దేవుని కున్నదంతా మీదే అని సైతానుకు చెప్పండి. క్రింద ఉన్న లేఖన భాగం సైతానుతో చెప్పి దేవునిలో మీకున్న ప్రాముఖ్యతను తెలియజేయండి. - "నీవు నా దృష్టికి ప్రియుడవైనందున ఘనుడవైతివి. నేను నిన్ను ప్రేమించు చున్నాను గనుక నీకు ప్రతిగా మనుష్యుల నప్పగించుచున్నాను. నీ ప్రాణమునకు ప్రతిగా జనములనప్ప గించుచున్నాను."-(యెషయా 43:4) మీ ప్రార్థనలకు జవాబైన దేవుని వాగ్దానములను వాడికి గుర్తు చెయ్యండి. దేవుని వాగ్ధానములను మాటమాటకి వల్లించి సైతానుని నీ వద్దనుండి వెళ్ళగొట్టండి.

ప్రార్థనపై అతి ప్రమాదకరంగా సైతాను దాడి చేస్తాడు. ఎలాగంటే నీవు ప్రార్థన చేయకు, నీవు ప్రార్థన చెయ్యనవసరం లేదు, ప్రార్థన అనేది బలహీనులకు, సామర్థ్యం లేనివారికే అని చెప్తాడు. నీవు బలవంతుడవని, నీ సామ్యర్థము బట్టి ప్రార్థన లేకుండానే నీస్వశక్తితో విజయం సంపాదించగలవని సైతాను నీకు సూచిస్తాడు. అవిశ్వాసులు ప్రార్థన లేండానే వారి శక్తియుక్తులు ఉపయోగించి ఎలా గొప్పకార్యాలు సాధించారో సైతాను మన కళ్ళముందు చూపిస్తాడు. ఇదే విశ&ఆవసికి భయంకరమైన శోధన. ఈ సమయంలో నీవు దేవుని మీద అనుమానం పెట్టుకొని నీ మీద నీకే నమ్మకం కలిగి ఉంటావు. అప్పుడు నీవు దేవుని మీదే తిరగబడతావు. సైతాను, నేను దేవుని మీద తిరుగుబాటు చేసినట్లు, నీవు కూడ తిరుగుబాటు చేసి నీ స్వతంత్రతను కాపాడుకో! అని బోధిస్తాడు. దేవుడిచ్చిన అధికారమును బట్టి సైతానుని ఎదిరించండి అప్పుడు వాడు మన యొద్దనుండి పారిపోతాడు. సైతానా, దేవుడు లేకుండా నేనేమి చెయ్యలేనని ధైర్యంగా,

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

అధికారపూర్వకంగా వాడి ముందు ఒప్పుకోండి. ప్రభువైన యేసు చెప్పాడు - "నాకు వేరుగా ఉండి మీరు ఏమియు చెయ్యలేరు" - (యోహాను 15:15). దేవునిపై తిరుగుబాటు చేయడం మీరు నిరాకరించండి. మీకు కలిగిన సామర్థ్యములన్నియు దేవుని వలన కలినవని, అవి దేవునికి లోబడినప్పుడే బలంగా పని చేస్తాయని సైతానుతో చెప్పండి. విశ్వాసుల విజయమును బట్టి కీర్తన 37:1,2, ప్రకారం ఈ విధంగా చెప్పు సైతానుతో - "చెడ్డవారిని చూచి నీవు వ్యసన పడకుము. దుష్కార్యములు చేయువారిని చూచి మత్సర పడకుము వారు గడ్డివలె త్వరగా ఎండి పోవుదురు. పచ్చని కూర వలె వాడి పోవుదురు." సైతాను మరొక మార్గంలో ఇలా శోధిస్తాడు. పట్టుదలగా చిన్న విషయాల గురించి ఎందుకు ప్రార్థిస్తావు? పెద్ద విషయాల గురించే ప్రార్థించు అని నిన్ను స్వతంత్రంగా నడిపిస్తాడు. నీవు పరిపక్వతలోనికి వెళితే దేవుడు నీ మీద ఆధారపడుతున్నాడని నిరూపించుకో! అని సూచనలిస్తాడు. మనకు తెలియని దేమంటే దేవుని పైన ఆధారపడిన వారిమీద దేవుడు ఆధారపడతాడు అనే విషయం. చిన్న విషయాలలో కూడ నా సొంతశక్తి మీద, నా సొంత బలం మీద ఆధార పడటం లేదని సైతానుతో చెప్పండి. దేవుడు మీమీద శ్రద్ధ కలిగియున్నాడు. ఎలాగనగా - "నీ తలవెంట్రుకలలో ఒకటి కూడ ఆయన చిత్తం లేకుండ నేలరాలదు. నీ తలవెంట్రుకలన్నియు లెక్కింపబడి యున్నవి." - ఏది చిన్న విషయం? సైతానుతో చెప్పండి. ఏదీ చిన్న విషయమూ కాదు, ఏదీ పెద్ద విషయమూ కాదు. దేవుడొక్కడే గొప్పవాడు. మీ జీవితంలో అతి స్వల్ప విషయాలు కూడా దేవుని సన్నిధిలో మొర్రపెట్టడానికి ముందుకు వెళ్ళండి. అది దేవునికి అతి ముఖ్యమైంది. నేను గొప్ప చెప్పుకుంటున్నాను అనుకోకండి. మీరు ఒక విషయం తెలిసికోవాలని ఆశపడుచున్నాను. - కొద్దిరోజుల క్రితం అద్దం ముందు నేను నిలువబడి నా యావత్ శరీరమును బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తూ, నా అవయవ భాగాలన్నీ దేవునికి వినయంగా లోబడి ప్రార్థించేలా ఆయన సహాయమును కోరుకుంటున్నాను. ఆయన నా దేవుడు. ఆయనతో నాకున్న ప్రార్థనా సంబంధంలో ఇదొక భాగము. (ఇంకావుంది)



బ్రదర్ ఎం.ఎ.పాల్ పాస్టర్

# ప్రార్థించేసంఘము న్యాయాధిపతులు 6:1-10



రెవ.డా॥ శ్రీమతి విజయ చిత్రాంజన్

ప్రభువు నందు ప్రియులైన సోదరీ సోదరులకు మన రక్షకుడైన ప్రభువైన యేసుక్రీస్తు నామములో నా యొక్క శుభములు.

నా స్నేహితులారా! ఈ దినాలలో సంఘాలు చాలా శక్తిని సంపాదించినవై యుండవలెను. ఎందుకనగా సంఘాలను గలిబిలి పెట్టే సాతానుడు ఎప్పుడు ఎక్కడ ఎవర్ని మ్రింగుదునా అని పొంచి యుంటున్నాడు. 1 పేతురు 5:8. మనం వాడి దాడుల నుండి తప్పించుకోవాలంటే ప్రార్థన అనే ఆయుధమును ఉపయోగిస్తేనే తప్ప మరి దేనివలన మనము వాడ్ని ఎదిరించలేము. కనుక సంఘస్థులు ప్రార్థనాపరులై ప్రతిదినము ఎటువంటి శోధననైనా ఎదుర్కొనే శక్తిని గల్గియుండాలి.

మన పాఠ్యభాగము న్యాయాధిపతులు 6:1-10 ప్రియులారా! ఈ వాక్యములో మన పితరులైన ఇశ్రాయేలీయులు తమ శత్రువులైన మిద్యానీయుల చేతిక్రింద బానిసలైరి. ఎందుకు అలా బానిసలుగా పట్టబడ్డారు అని ఆలోచిస్తే "ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి దోషులైనందున" అని మొదటి వచనములో వ్రాయబడివుంది. ప్రియమైనవారలారా! గమనించండి, ప్రభువును ఆరాధించి ప్రార్థించవలసిన ఇశ్రాయేలీయులు యెహోవా దృష్టికి నీతిమంతులుగా కనబడవలసిన ఇశ్రాయేలీయులు ఈ దినం ఆయన దృష్టిలో దోషులుగా కనబడుతున్నారు. ఎందుకు? సరియైన ప్రార్థనా జీవితం వారిలో లేదు. కనుకనే, వారు శత్రువుల చేతిక్రింద అణిగిమణిగి యుండవలసి వస్తుంది. ప్రియులారా! ఒక్కసారి ఇశ్రాయేలీయులను సంఘంతో పోల్చుదాము. మిద్యానీయులను శత్రువైన సాతానుడు అనుకుందాం. స్నేహితుడా! సంఘంలో ప్రార్థన ఎప్పుడైతే తగ్గుతుందో ఆయన దృష్టికి దోషులుగా కనబడతాము. ప్రార్థన చెయ్యకపోవడమే పాపం. పాపముతో వున్నవాడు దోషి. దేవుని దృష్టికి మనం దోషులుగా కనబడుతున్నామా? నిర్దోషులుగా కనబడుతున్నామా? అనే ఆలోచన మీదే. ప్రియులారా! ఎప్పుడైతే మనలో ప్రార్థనా జీవితం ఉండదో శత్రువైన సాతాను చేతికి చిక్కనట్లే. మిద్యానీయుల చేయి ఇశ్రాయేలీయుల మీద హెచ్చుగా వుంది. కనుకనే వారు గుహలను, అరణ్యప్రదేశములను ఆశ్రయించవలసి వచ్చింది. ఎంత సిగ్గుచేటు! ప్రియులారా, శత్రువును తరమవలసిన బలశూరులైన ఇశ్రాయేలీయులు బలహీనులుగా వున్నారు. ఎందుకు? ప్రార్థన లేదు కనుకనే. నీ జీవితంలో కూడా ప్రార్థన లేకపోతే నీ మీద కూడా సాతానుని చేయి హెచ్చుగా వుంటుంది జాగ్రత్త. నీవు ఏ గుహలను దాగుచోటులను ఆశ్రయిస్తావు? నీ ఆశ్రయపురము ప్రార్థనే. ఇశ్రాయేలీయులు మిద్యానీయుల వలన మిక్కిలి హీన దశకు వచ్చినప్పుడు వారు యెహోవాకు మొర్రపెట్టిరి అని వ్రాయబడివుంది. ప్రియమైన వారాలారా! ఎంత భయంకరమైన పరిస్థితి ఏర్పడిందో చూసారా. హీనదశకు శత్రువులు గురిచేసారు.

శత్రువైన సాతానుడు కూడా హీనదశకు గురిచేస్తాడు. నీవు వాడ్ని ప్రార్థన అనే ఆయుధం వలనే ఎదుర్కోవాలి. జాగ్రత్తసుమా! నేను చెప్పే సలహా ఏమిటంటే నీవు హీనదశకు రాకముందే దానిని ప్రార్థన ద్వారా ఎదుర్కోవాలని నా ఆశ. మీరు వోధనలో ప్రవేశించకుండునట్లు మెలుకువ కలిగి ప్రార్థన చేయుడి అనే వాక్యం మనకి తెలిసినదే. ఆ వాక్యం భవిష్యత్‌కాలమును సూచిస్తుంది. వోధన రాకముందే జాగ్రత్తగా వుండమని.

ఒక చిన్న సలహా

1) నా యెదుట శత్రువు నాకన్న బలమైన వాడు

2) నా శత్రువు నాకంటే బలహీనుడు.

ఈ వ్యాక్యానవే నీవు శత్రువును చూడగానే కనబడుతుంది. సీతానుడు బలవంతుడు కాడు, బలహీనుడు కాని దేవనినైన జయించేది ప్రార్థనే. కనుక సంఘం ఎప్పుడు ప్రార్థించేదిగా వుండాలి. ప్రభువు మిమ్మును దీవించును గాక.

స్తుతి పాత్రుడు సౌజన్యంతో...

# దైవారాధన

బ్రదర్ జాషువా గూటం
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ

వేదవాణి సౌజన్యంతో...

దేవుని ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను అని యేసుప్రభువు చెప్పెను. గనుక ఆయనను ఆరాధించ వలెననిన సత్యమును ముందు మనము తెలిసికొనవలెను. సత్యమనగా యేమి? అని మీరడుగవచ్చును. దేవుని వాక్యమే సత్యము. "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము: నీ వార్యమే సత్యము" అని యేసుప్రభువు దేవుని వాక్యమును గూర్చి పలికెను. మరల ఆయన, "నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను" అని చెప్పుచున్నాడు. గనుక మనము దేవుని ఆరాధించునపుడు దేవుని యొక్కయు, దేవుని కుమారుడైన క్రీస్తు యొక్కయు వాక్యము ననుసరించి ఆరాధింపవలెను. (యోహను 17:17; 14:6).

సత్యము ఎల్లప్పుడు పరిపూర్ణమైనది. పరిపూర్ణ సత్యము దోషము లేనిది. అందువలన అది ఎల్లప్పుడు ఏకీభావమునే వ్యక్తపరచునుగాని, స్వయం విరుద్ధ సంగతుల నది బోధింపదు. సత్యవాక్యమయిన బైబిలును మనము చదువునప్పుడు, అందులో మనకు కన్పడు ఆరాధనక్రమము, ఆరాధన యంతయు ఏకభావమునే వ్యక్తపరచును గాని, వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు సంగతుల నది బోధింపదు. దేవుని వాక్య ప్రకారము లేనిదల్లా అసత్యమని మనము గ్రహించవలయును. మనము అసత్యమును ద్వేషించి, సత్యమును ప్రేమింపవలెను. అపొస్తలుడైన పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు : "దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను, నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించి యుండును. ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాష కలవారు అందరును శిక్షావిధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2థెస్స 2:10-2). దుర్నీతి నుండియు, పాపమునుండియు మనము విడుదల పొందవలె ననిన మనము సత్యమును తెలిసికొని, దానిని పాటించవలయును. యేసు ఇట్లు చెప్పుచున్నాడు "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహా 8:31-32). మనము దేవునికి చేయు సేవ లేదా ఆరాధన సత్యవాక్యము ననుసరించి యుడవలెను. నిష్కపట హృదయము మనకు ఉన్నంత మాత్రమును అది సరిపోదు. మనకు తోచినదల్లా దైవారాధనలోనికి మనము తీసొకిన రాకూడదు. మనము చేయు సత్యారాధన యెట్లుండవలెను అని మనము అడుగవచ్చును.

మొదటిగా మన ఆరాధనమూర్తి నిజదేవుడై యుండవలెను. మానవులను కాని, మానవ కల్పిత విగ్రహములను గాని మనము ఆరాధించకూడదు. "లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కఏ దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదము. దేవత లనబడినవారును, ప్రభువు అనబడిన వారును అనేకులున్నారు. ఆకాశమందైనను, భూమి మీద నైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను, ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము; (1 కొరింధి 8:4-16). దేవుడు ఆత్మయైయున్నాడు. ఆయన నిర్జీవమైన ఒక విగ్రహము కాదు. అందువలన ఈ ఆత్మయైన దేవుని మనము మన ఆత్మద్వారా ఆయన వాక్యజ్ఞానము కలిగి ఆరాధింపవలెను.

మనము ఆరాధించునపుడు మనకును, దేవునికిని సరియైన మధ్యవర్తి యుండవలెను. ఈ మధ్యవర్తి భూసంబంధ యాజకుడు కాదు, గాని ఆయన మన ప్రధాన యాజకుడగు యేసుక్రీస్తే. "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తి ఒక్కదే; ఆయన క్రీస్తు యేసను నరుడు" అని బైబిలు బోధించుచున్నది (1 తిమోతి 2:5). "ఆకాశమండలము గుండ వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధాన యాజకుడు మనకు ఉన్నాడు. గనుక మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము. మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను గనుక మనము కనికరింపబడి, సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" (హెబ్రీ 4:14-16).

(వచ్చే సంచికలో....)

★ నన్నెరిగినవాడు ఒకడును నాకు లేకపోయెను





# దేవుని ఆరాధించుటకు నేనే సంఘములోకెళ్ళాలి?

## (To Which Church I should Go for worship God?)

ఆ విధముగా కాక మేము పౌలు వారము, అపొల్లో వారము, లేదా లూథర్ వారము, బాప్టిస్టు వారమని మనము పిలువబడినయెడల శరీర సంబంధులైన వారమేగాని ఆత్మ సంబంధమైన వారముగా ఉండనేరము (1కొరింధి3:4-11).

క్రీస్తు సంఘము "దేవుని నిత్య సంకల్పము" దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసు నందు చేసిన నిత్య సంకల్పము చొప్పున క్రీస్తు సంఘము ద్వారా తనయొక్క నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించెను (ఎఫెసీ 3:8-11) "ఈ మర్మము గొప్పది: అయితే నేను క్రీస్తునుగూర్చియు సంఘమునుగూర్చియు చెప్పుచున్నాను" (ఎఫెసీ 5:32). అని పౌలు చెప్పుచున్నాడు. ఏ సంఘమైన ఒక్కటే అనుట, ఏ దేవుడైన ఒక్కటే అనుట ఏ బాప్తిస్మమైనను ఒక్కటే అనుట మనుష్యులను సులభముగా చిక్కులు పెట్టు పాపము. బైబిలు చెప్పునదేమనగా "సంఘము (శరీరము) ఒక్కటే, ప్రభువు ఒక్కడే, బాప్తిస్మము ఒక్కటే ..." (ఎఫెసీ 4:4-6). సంఘమును యేసు క్రీస్తు వారు కట్టెను. అందుచేతనే అది క్రీస్తు సంఘమైనది.

యేసు బాప్తిస్మము (ముంచుట) పొంది నీతియావత్తు ఈలాగున జరుగవలెనని చెప్పెను (మత్తయి 3:15). అందుచేత బాప్తిస్మము పొందినవారిని ప్రభువు తన సంఘమునకు మాత్రమే చేర్చుచుండెను (అపో॥ కా॥ 2:47). బాప్తిస్మము పొందినవారు ఏ ఇతర సంఘమునకు చేర్చబడినట్లు దైవగ్రంథమందు ఎచ్చటను వ్రాయబడలేదు. శాశ్వతము నిలిచే దేవునివాక్యము ను మనము పూర్ణహృదయంతో నమ్మినయెడల నిశ్చయముగా ఒక పురుషుని వివాహము చేసుకొనిన స్త్రీ మరొక పురుషుని పేరు పెట్టుకొనదు. పెండ్లి కుమారుని ఇంటి పేరు ధరించుట పరిపాటి. దానికి కారణమేమంటే - స్త్రీ కి శిరస్సు పురుషుడు. అటువలెనే సంఘమునకు శిరస్సు క్రీస్తు కనుక, క్రీస్తుకి విధేయత, నమ్మకము కనబరచు ప్రతి వ్యక్తి క్రీస్తు స్థాపించిన తన సంఘమైన క్రీస్తు సంఘ సభ్యుడుగా మాత్రమే ఉండగలడు. (ఎఫెసీ5:23). సర్వలోక రక్షణార్థమై ప్రభువు ఒక్కసారే కట్టిన సంఘము కొరకు ప్రయాసపడవలసి యున్నది. పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధనిమిత్తము మనము పోరాడవలసియున్నది (యూదా 3).




**క్రీస్తు సంఘము**

**స్టీఫెన్ యం. సుందర్,**

సువార్తికులు

***(వివాహ రిజిస్ట్రార్ ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్)***

**గుంటూరు-522 007.**



# శుభాకాంక్షలు

జీవముగల దేవుని సంఘములో జనులేలాగు ప్రవర్తించవలెనో అని నీకు తెలయవలెనని ఈ సంగతులను నీకు వ్రాయుచున్నాని పౌలు తిమోతికి వ్రాసినట్లు 1తిమో 3:14 చూస్తాం.



**మీరు క్రైస్తవనాడు ద్వారా ఆంధ లోకానికి వ్రాస్తున్న వ్రాతలు చారిత్రిక సత్యాలు. ఎన్నో సంఘాలను ఆత్మీయంగా సరిచేస్తు బలపరుస్తు నాయకులను విశ్వాసులను పరిచర్యలో ముందుకు దూసుకొని వెళ్లుటకు ప్రోత్సాహాన్నిస్తు దిగ్విజయంగా రెండు వసంతాలు ముగించుకొని మూడవ సంవత్సరములో అడుగిడిన మీకు అభినందనలు తెలియజేయుచున్నాము.**

**— పాస్టర్ కలకుంట విక్టర్ రాజేంద్రప్రసాద్**

**అబ్బా అసోసియేషన్ ఆఫ్ బైబిల్ బిలీవర్స్ అసెంబ్లీ**

**సాలూరు, విజయనగరం జిల్లా.**


## పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు

**క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు**

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

**ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!**


## ఆహ్వానం

# V.V.B.S.

**(VISAKHA VALLEY BIBLE SCHOOL)**

నందు రెండు సంవత్సరముల తర్ఫీదునకు....

(Eng / Telugu) అడ్మిషన్లు కోరబడుచున్నవి. ఇంటర్ ఆపై చదువు చదివిన (మగవారు) బైబిలు నేర్చుకొనుటకు మరియు సేవ చేయుటకు ఇష్టపడువారికి ఇదొక సువర్ణావకాశం. ప్రస్తుతం వారానికి 2దినముల క్లాసులు జరుగుచున్నవి. రెగ్యులర్ క్లాసులు జనవరి 2009 నుండి ప్రారంభం. అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు, మరియు సువార్త పక్షముగా సమర్పించుకొన్న ఉపాధ్యాయులు బోధించెదరు.

సంప్రదించండి

**విశాఖవేలీ బైబిల్ స్కూల్,**

ఎమ్.ఐ.జి.62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ-44

ఫోన్ : 9849546828, 9908165370


★ కరుణించువారికొరకు కనిపెట్టుకొంటిని గాని యెవరును లేకపోయిరి

# ఆశీర్వాదం అందుకున్న అరిమతయియ యోసేపు

మార్కు 15:43, లూకా 23:51, యోహాను 19:38

అరిమతయియ అనగా ఎత్తు అని అర్థం. యోసేపు అనగా యెహోవా ఎక్కువ చేయును అని అర్థం. పరిశుద్ధ గ్రంథములో ఈయనను గూర్చి తక్కువగా వ్రాయబడినప్పటికి భక్తిలో, మంచి పనులు చేయు విషయములో, శిష్యరికములో ధైర్యము కలిగినవాడుగా చాలా ఎత్తులో ఉన్నవాడుగా మనకు కనబడతాడు. బైబిలు ఆధారముగా ఆయనలో ఉన్న సదుగ్ణాలు పరిశీలించుదాం. ధ్యానించుదాం, ఆచరించుదాం.

**1) శిష్యరికపు మనసు కలిగినవాడు (యోహాను 19:38) :** "అటు తరువాత యూదుల భయము వలన రహస్యముగా "యేసు శిష్యుడైన అరిమతయియ యోసేపు, తాను యేసు దేహమును తీసికొనిపోవుటకు పిలాతు నొద్ద సెలవడిగెను''. శిష్యునికి తగిన నోరు దేవుడు యోసేపుకి ఇచ్చాడు (యెషయా 50:4). ఈ సమయములో శిష్యుల యొక్క లక్షణాలు ఏ విధముగా ఉండాలో దైవ వాక్య ఆధారముగా కొన్నింటిని చూద్దాం. (1) శిష్యుడు ఫలించాలి. యోహాను 15:8 (2) శిష్యుడు వాక్యమందునిలిచి ఉండాలి. యోహాను 8:31. (3) శిష్యుడు ప్రేమ కలిగి ఉండాలి. యోహాను 13:35 (4) శిష్యుడు బోధకుని వలె ఉండాలి. మత్తయి 10:24, 25. (5) శిష్యుడు సమర్పణ హృదయం కలిగి ఉండాలి. లూకా 14:16,33. (6) శిష్యుడు తగ్గింపు స్వభావం కలిగి ఉండాలి. మత్తయి 16:24.

ఈ లక్షణాలన్ని కలిగి ఉన్నవారినే మనము యేసు శిష్యులని పిలవవచ్చుప వీటిలో ఏమి లేకపోయినా వెరూ యేసుకి శిష్యులుగా ఉండలేరు. అరిమతయియ యోసేపు కొంతకాలం రహస్య శిష్యుడిగా ఉండవచ్చుప కాని ఇప్పుడు ధైర్యముగా ముందుకు వచ్చాడు.

**2) భక్తి మనస్సు కలిగినవాడు (లూకా 23:51) :** "అరిమతయియ అను యూదుల పట్టణపు సభ్యుడైన యోసేపు అను ఒకడుండెను. అతడు సజ్జనుడును నీతిమంతుడునై ఉండి వారి ఆలోచనకును వారు చేసిన పనికిని సమ్మతింపక దేవుని రాజ్యము కొరకు కనిపెట్టుచుండినవాడు'' అతడు సజ్జనుడు, నీతిమంతుడు అంటే భక్తి మనస్సు కలిగినవాడు అని అర్థం అవుతుంది. అంతమాత్రమే కాదు ఆయన యూదులకు ప్రత్యేకముగా ఉన్నవాడు అని కూడా వ్రాయబడినది. (1) భక్తి కలిగిన వారి మీద పరిశుద్ధాత్మ ఉంటుంది. లూకా 2:25 (2) భక్తి కలిగిన వారిలో భయము, ధైర్యము, ప్రార్థన చేసే మనసు ఉంటుంది. అపో॥కా॥ 10:2. (3) భక్తి కలిగిన వారు మంచి పేరు కలిగి ఉంటారు. అపో॥కా॥ 22:12 (4) భక్తి కలిగిన వారు దేవుని వాక్యమును వెంబడిస్తారు. అపో॥కా॥ 13:43.

**3) తెగువ మనస్స కలిగినవాడు (మార్కు 15:43) :** "గనుక సాయంకాలమైనప్పుడు అరిమతయియ యోసేపు తెగించి పిలాతునొద్దకు వెళ్ళి యేసు దేహము (తనకిమ్మని) అడిగెను'' ఈయన తెగించి పిలాతు దగ్గరకు వెళ్ళాడు అని ఉంది. ఆ సమయములో నేను యేసు శిష్యుడనని చెప్పుకోవడానికి అందరూ భయపడ్డారు. ఆయనతో ఉన్న శిష్యులు, ప్రజలు అందరూ విడిచిపెట్టారు. చివరకు పేతురు ఆయనను (యేసుని) ఎరుగనని ముమ్మారు బొంకాడు. యేసు నాకు తెలుసు అని ఒప్పుకొంటే వారి జీవితము ఏమైపోతుందో అని జంకారు. కాని రహస్యముగా ఉన్న శిష్యుడు ఇప్పుడు నిమైన శిష్యుడుగా ఉండి బయటకు వచ్చి యేసు దేహము కావాలని అడుగుతున్నాడు. మామూలుగా బ్రతికి వున్న మనిషి (దేహము) కోసం ప్రజలు కావాలని ఆశిస్తారు. కాని ఈయన చనిపోయిన దేహము తనకిమ్మని అడుగుతున్నాడు. సామాన్యముగా మనిషి చనిపోతే ఒక పైసా విలువ కూడా చేయరు అంటారు. కాని యేసు చనిపోయినా గాని ఆయనలో ఉన్న శక్తిని అరిమతయియ యోసేపు గుర్తించగలిగాడు.

**4) నిశ్చయత మనసు కలిగినవాడు (లూకా 23:51, మార్కు 15:43) :** "అతడు ఘనత వహించిన యొక సభ్యుడై, దేవుని రాజ్యము కొరకు ఎదురు చూచువాడు'' అని వ్రాయబడి ఉన్నది. దేవుని రాజ్యము గూర్చి ఒక నిశ్చయత కలిగినవాడు. ఆయన మనస్సు భూసంబంధమైనది కాదు పరలోక సంబంధమైనది. (కొలస్సీ 3:1-3). మన పౌర స్థితి భూసంబంధమైనది కాదు పరలోక సంబంధమైనది (పిలిప్పీ 3:20). మనకు దేవుని రాజ్యము మీద నిశ్చయత కలిగిన మనస్సు ఉండాలి.

**5) పనిచేసే మనసు కలిగినవాడు (మార్కు 15:43) :** "అతడు ఘనత వహించిన యొక సభ్యుడై'' అని మార్కు భక్తుడు అరిమతయియ యోసేపుని గూర్చి వ్రాస్తున్నాడు. అంటే మంచి పేరు ప్రఖ్యాతులు కలిగినవాడు. పనిచేసే మనస్తత్వము ఉన్నవాడు కాబట్టి ఒక సభక సభ్యుడుగా ఉండగలిగాడు. మనం పని చేసినప్పుడు దేవుడు గుర్తిస్తాడు. ప్రభుత్వం గుర్తిస్తుంది. ప్రజలు గుర్తిస్తారు. సమాజంలో ఒక స్థానం సంపాదించుకోవాలంటే సేవ చేసే మనస్సు ఉండాలి. "మానవసేవయే మాధవ సేవ'' మానవునికి సేవ చేస్తే చేసినట్లు (మత్తయి 25:40).
1) దేవుని సేవించుట వలన ఘనత వస్తుంది. 2) దేవుని దాసుడు ఆయనకు ఇష్టుడు మనుష్యుల దృష్టికి యోగ్యుడు. రోమా 14:18. 3) దేవుని పనికి ఫలితముగా స్వాస్థ్యము అనుగ్రహించబడుతుంది. కొలస్సీ 3:23-24.



డా॥ **అరుణ్ కుమార్ కె. మహంతి,**
డైరెక్టర్, ఎ.ఎం.జి.

**సువార్తికులు ఎస్. జాన్‌డేవిడ్ అయ్యగారి సేవను దేవుడు గుర్తించాడు. ప్రభుత్వం గుర్తించింది. ప్రజలు గుర్తించారు. అందువలననే ఆయన అందరి దృష్టిలో మన్ననలను సంపాదించుకొన్నారు. ఒక సామాన్య వ్యక్తిలో దేవుడు అసమానమైన గుణాలు దాచి ఉంచాడు. ఎంత ఆశ్చర్యకరుడు దేవుడు. ఆయన నామమునకే మహిమ కలుగును గాక.**

*(ప్రసంగ సహకారి సౌజన్యంతో...)*

## అభినందనలు

విశ్వాసముతో దేవుని (యేసుక్రీస్తు) వైపు చూస్తూ '2' సంవత్సరాల క్రితం ప్రారంభించిన క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక వార్తా పక్ష పత్రిక ఎడిటర్ మరియు నా ప్రియ మిత్రులైన వై.కనకరాజుకు నా హృదయపూర్వక అభినందనలు.

క్రైస్తవనాడు పత్రికను ప్రారంభించేటప్పుడు ఆర్థిక స్థితులవైపు చూడక, ఆశీర్వాదానికి కర్తయైన యేసువైపు చూసిన వై. కనకరాజు మనోధైర్యం నాకెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. ప్రారంభించుటకు ముందు రోజు రాత్రి వేళ ప్రార్థించుటకు నన్ను ఆయన పిలిచినపుడు సంతోష హృదయంతో దేవుడు ఆయన యెడల చేసిన ఆశ్చర్యకార్యాన్ని బట్టి దేవున్ని స్తుతించాము. ఆనాటి నుండి ఆయన యెడల దేవుడు చేస్తున్న కార్యాలకు నేను, దేవుడు నాకప్పగించిన సంఘ స్థలం ప్రత్యక్షసాక్షులం. అక్షణాలు, ఆ దినాలు ఎప్పటికీ మరపురానివి. ఏనాటికీ మరువలేనివి. '3' వ సంవత్సరంలోకి అడుగిడిన క్రైస్తవనాడు పత్రికకు ప్రభువు తన కృపా సహిత ప్రేమను, ఆశీర్వాదాలను మెండుగా దయ చేయాలని ఆశిస్తూ ప్రార్థిస్తున్నాం. క్రైస్తవనాడు పత్రికకు ఎన్ని అవాంతరాలు వచ్చినా, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడినా ప్రభువు తగు సహాయం చేసి వాటినన్నిటిని అధిగమింపజేసారు దేవుని స్తోత్రము. మనుష్యులు విడిచినా దేవుని వైపు చూసిన వారిని ఆయన ఎన్నడు విడువడనేది ఎడిటర్ కనకరాజుకున్న విశ్వాసం. అదే ఆయన విజయం. దేవుని గొప్పతనాన్ని క్రియలతో కూడిన విశ్వాసపు విజయంతో సమాజానికి చూపుటకు బుజువుగా " ఆశీర్వాదం " అను మరో వార్తా సమాహార మాస పత్రికను ప్రారంభిస్తూ మరోమెట్టు ఎదగబోతున్న మీ విశ్వాసపు విజయసోపానానికి నా తరపునా, సంఘం తరపునా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ..... మీ ప్రియమిత్రుడు మరియు సంఘస్థులు



పాస్టర్ జె.స్టీవెన్
జీసస్ గ్రేస్ చర్చి
ఆరిలోవ

సేవలో పాలిభాగస్తులవాలనే ఆసక్తి గలవారికి **క్రైస్తవనాడు ఆహ్వానం..**

## రండి! మీ సహకారం పెట్టుబడి రూపాన మార్చండి!!

క్రైస్తవనాడు మరింత విస్తరించాలనే ఆసక్తి కలిగి ఉన్నాం. దానికి మీ సహకారం అవసరం. కాబట్టి అవకాశమున్నవారు తమ స్పందనను తక్షణమే తెలియజేయగలరు. మీమీ ప్రాంతాల్లో ఏజెన్సీకై తగిన సొమ్ము మాకు చెల్లించి ఏజెన్సీని పొందగలరు. తద్వారా మీరూ మాతో పాలివారై లబ్ధిపొందగలరని ఆశిస్తున్నాం. ఆ విధంగా మనం కూడి దేవుని ఘనమైన వాక్య విశేషాల్ని అందరికీ చేరువయేట్లు చేయగలం. దేవుని జతపనివారలంగా ప్రభువిచ్చు మేలులను పొందుతూ అనేకులకు ఆదర్శవంతులమై, ఆచరణీయంగా మనల్ని మనం ప్రభువు పనిలో కట్టుకుందాం! లోకానికి కనబర్చుకొందాం!! మరెందరో మన ద్వారా ఆనందంగా జీవించేందుకు మన వంతు ప్రయత్నం మనం చేద్దాం!!! దేశ సౌభాగ్యంలో క్రైస్తవనాడు, తద్వారా మనం భాగస్వామ్యులమై అనేకులకు పని కల్పిస్తూ సంతోషిస్తూ ప్రభువు పనిలో జతపనివారమై పరలోకం పొందుటకు సిద్ధపడదాం. అంతమువరకు ఆయనే మనలను సరిచేయును. దేవుడు అట్టి కృపను సదాకాలం మనకు దయచేయును గాక.

-ఎడిటర్

RNI APTEL/2006/17980




# శుభాకాంక్షలు

ఆధ్యాత్మిక జీవితంలో ఎదుగుదలకు
సహాయపడుతున్న క్రైస్తవనాడు పక్షపత్రిక
దిగ్విజయంగా రెండు వసంతాలు ముగించుకొని
మూడవ సంవత్సరములో అడుగిడుతూ మరెన్నో
ఆధ్యాత్మిక రచనలతో క్రైస్తవలోకానికి దేవుని ఉద్ధేశ్యాన్ని
తెలియజేస్తారని అశిస్తూ.....
ఆశీర్వదిస్తూ.....



రెవ.డా. సిహెచ్. అర్జునరావు
డైరెక్టర్, విజన్ నేటివ్స్
కొమ్మాది, విశాఖపట్నం


క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు ☞ చందాలు పంపి పొందొచ్చు


# హృదయపూర్వక శుభాకాంక్షలు



క్రైస్తవలోకంలో ఓ క్రొత్త వరవడిని తీసుకువచ్చిన మన ఆధ్యాత్మిక పక్షపత్రిక క్రైస్తవనాడు దిగ్విజయంగా '3'వ సంవత్సరంలోకి అడుగిడిన శుభసందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఇంకా ఎన్నో వినూత్నమైన రచనలతో ముందుకు సాగాలని ప్రేమపూర్వకంగా కోరుకొంటూ......

సీనియర్ పాస్టర్ బి.జె.వి. ప్రసాద్
పాస్టర్ బి.డేవిడ్ కిరణ్ కుమార్
అడ్డురోడ్డు, విశాఖజిల్లా






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*